గీతలో చాలా ఉంటాయి. మీ బుద్ధికి అందేవి అన్నీ నిజం అని, మీ బుద్ధికి అందని విషయాలు అబద్ధాలు అని మీరు అనుకొంటున్నారు. మీ బుద్ధికి అందటం లేదు కాబట్టి అవి అబద్ధాలు అని అనుకోవద్దు. వాటిని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి. ఎంత బ్యూటీఫుల్ ఎక్స్‌ప్రెషనో చూడండి. మీకు తెలుసున్నవన్నీ నిజమా? తెలియని విషయాలు అన్నీ అబద్ధాలా? అలా కాదు. వాటిని మీరు అర్థంచేసుకోవటానికి ప్రయత్నం చేయండి అంటున్నారు ఆచార్యులవారు. రాగద్వేషాలు లోపల పెట్టుకొని మీరు భగవద్గీత చదువుతూ ఉంటే భగవద్గీత తన హృదయాన్ని మీకు ఇవ్వదు. చదివితే చదవండి.

సద్వస్తువును గ్రహించినవాడిని సత్పురుషుడు అంటారు. మనం అజ్ఞానమనే సముద్రంలో, సంసారం అనే సముద్రంలో ఉన్నాము. ఈ సముద్రంలోనుండి ఒడ్డుకు రావటానికి సత్పురుషులు నీకు సహకరిస్తారు. నీలో ఉన్న దేహబుద్ధిని నశింపచేసి నీకు ఆత్మబుద్ధిని ప్రసాదిస్తారు. మిమ్మల్ని అనుగ్రహించటం తప్పించి ఇంకో పని వారికి లేదు. మీ మీద ద్వేషం పెట్టుకొందామనుకొన్నా వారికి ద్వేషం ఎలా ఉంటుందో తెలియదు. మీమీద విరోధం పెట్టుకోవటం, మిమ్మల్ని శపించటం ఇటువంటి పనులు చేద్దామన్నా అవి వారికి చేతకాదు. చేతగాని పనులు వారు ఎలా చేయగలరు. వారికి చేతనైన పని అల్లా అనుగ్రహమే. అది తప్పించి ఇంకో పని వారు చేయలేరు. ఇంక ఏమి చెప్పమంటావు. అందుచేత సత్పురుషులను వెతుక్కోండి. తట్టండి తెరువబడుతుంది, అడగండి యివ్వబడుతుంది అన్నాడు ఏసు. ఇక్కడ భగవాన్ ఏమంటున్నారు అంటే సత్పురుషుల సాంగత్యాన్ని వెతుక్కోండి. ఐన్‌స్టీన్ ఏమన్నాడు అంటే సత్పురుషుల సహవాసం కోసం భూమి యొక్క అంచులదాకా వెళ్ళండి అని చెప్పాడు. మనస్సు అంతర్ముఖం అవ్వటం కష్టం. మీ చేతిలో డబ్బు ఉంటే బజారులో ఉన్న వస్తువును కొనుక్కోవటం ఎంత తేలికో మనస్సు అంతర్ముఖమవుతూ ఉంటే మీరు రీలైజేషన్ పొందటం కూడా అంతే తేలిక. సత్పురుషులు చేసే సహాయం ఏమిటి అంటే మీ మనస్సుకు అంతర్దృష్టిని కలుగజేస్తారు. మీరు ప్రయత్నం చేసి సాధించలేకపోయినా, మహాత్ముల సమక్షంలో మీ మనస్సు ఆటోమేటిక్‌గా అంతర్ముఖం అయిపోతుంది, నీ ప్రయత్నం లేకుండా మనస్సు అంతర్ముఖమవుతుంది, మనస్సు అంతర్ముఖమైన తరువాత నీకు అమృతానుభవం కలుగుతుంది. అదే నీ కడసారి జన్మ. ఇంక నీవు శవాలను మోయవలసిన పని లేదు. నువ్వు జపం చేయవచ్చు, ధ్యానం చేయవచ్చు, విచారణ చేయవచ్చు, ఇవన్నీ ప్రక్రియలు. కాని నీ మనస్సు అంతర్ముఖమవ్వటానికి హోలీ కంపెనీ ఎక్కువ సహకరిస్తుంది. మనస్సు అంతర్ముఖమైతే నీ కోరికతో సంబంధం లేకుండా ఏదోరోజున నీకు అమృతానుభవం కలుగుతుంది.



ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 19 | సంచిక : 06 | ఫిబ్రవరి 2014

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 12

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 15/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

కైకలూరు
27-12-2013

జిన్నూరు
30-12-2013

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, కైకలూరు – 27-12-2013)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈమధ్య కాలంలో జన్మించిన మహాత్ములు, మహర్షులలో రామకృష్ణపరమహంస, రమణస్వామి ఇద్దరు చాలా ముఖ్యులు. రమణభగవాన్ పైకి మనకు మహాజ్ఞాని కింద కనిపించినా ఆయన లోపల ఉన్నదంతా భక్తే. ఆయనలో భక్తిలేకపోతే అక్షరమణమాల ఎలా వస్తుంది. అక్షరమణమాల నవరసాలతో నిండినటువంటి గ్రంథం. భగవాన్ చెప్పిన టీచింగ్ అంతా ఆయన అనుభవంలోనుండి తీసి చెప్పినదే. భగవాన్ మరణానుభవం ద్వారా అమృతస్థితిని పొందారు. ప్రపంచ స్పిరిట్యువల్ హిస్టరీలో ఈ రకంగా అమృతానుభవం పొందిన వ్యక్తి ఎవరూ లేరు. ఈ ప్రపంచం ఉందా లేదా అని భగవాన్‌ను అడిగితే ఉందనీ చెప్పలేదు, లేదనీ చెప్పలేదు, ఉన్నదాని వలె కనిపిస్తోంది అన్నారు. ఆయన ఈ విషయాలన్నింటికీ అతీతుడు. భగవాన్ టీచింగ్ అజాతవాదానికి సన్నిహితంగా ఉంటుంది. అలాగని ఆయన గ్రౌండ్‌రియాలిటీస్‌ను విడిచిపెట్టలేదు, అన్నింటినీ సమన్వయం చేసుకొంటూ చెప్పారు.

రమణభగవాన్ పవళకుండ్రులో ఉండగా తల్లిగారు వచ్చి ఆయనను ఇంటికి తిరిగి వచ్చేయమని అడిగారు. అప్పుడు భగవాన్ ఒక వాక్యం చెప్పారు "అంతా ఈశ్వర సంకల్పంతో నడుస్తోంది. జరగవలసినది జరిగే తీరును, జరుగరానిది ఎవరు ఎంత ప్రయత్నం చేసినా జరుగనే జరుగదు, ఇది నిశ్చయం, ఊరక ఉండటం ఉత్తమం" అని చెప్పారు. భగవాన్ చెప్పిన ఈ ఒక్క సూత్రం మనకు జ్ఞాపకం ఉంటే చాలు. ఈ వాక్యం కనుక మీకు అర్థమైతే ఇంక మీకు దుఃఖస్పర్శ

కూడా రాదు. సముద్రంలో నీటిని మీరు మద్రాసులో తీసుకొన్నా, కలకత్తాలో తీసుకొన్నా దానిని నోటిలో పోసుకుంటే ఉప్పగానే ఉంటాయి. అదేవిధంగా రమణభగవాన్ టీచింగ్‌లోని ఏ వాక్యం తీసుకున్నా కులంతోటి, మతంతోటి సంబంధం లేకుండా మానవుడిని దుఃఖస్పర్శలేని స్థితికి తీసుకొని పోవటానికి ఆయన ప్రయత్నం చేసారు. ఆయన చెప్పిన సందేశం యొక్క సారం అంతా తల్లికి చెప్పిన వాక్యంలోనే ఉంది.

సినిమాలు ఎక్కడో మద్రాసులోనో, హైదరాబాద్‌లోనో తీస్తారు. అది మన ఊరికి వచ్చి ఆడుతుంది. అలాగే మన శరీరాలకు సంబంధించిన సినిమాలు అన్నీ తీసేసారు. ఇక్కడ ఆ విధి ప్రకారం శరీరం ఆడుతుంది. ఆ శరీరం ఎంతకాలం జీవించాలో, ఆ శరీరం ద్వారా ఏ అనుభవాలు పొందాలో ఆ అనుభవాలు పొందిన తరువాత ఆ శరీరం మరణిస్తుంది. జననమరణ చక్రంలో నుండి ఎలా విడుదల పొందాలో అనేక సూచనలు భగవాన్ చెప్పారు. రామకృష్ణుడుకంటే, ఆచార్యులవారికంటే భగవాన్ చెప్పిన బోధ తక్కువే అంటే ఆయన దగ్గరకు ఎవరైనా వచ్చి అడిగితే చెప్పారు, స్వతంత్ర్యంగా కొన్ని వ్రాసారు. భగవాన్ సబ్జక్టును క్లోజ్‌గా అర్థం చేసుకున్న వ్యక్తి మురుగునార్ ఒక్కడే నాకు కనిపించాడు. మిగతావారు లేరా అంటే చాలామంది భక్తులు ఉన్నారు లేరని నేను చెప్పటం లేదు. కానీ మురుగనార్‌కు భగవాన్ రూపం, భగవాన్ నామం, భగవాన్ టీచింగ్ తప్పించి ఆయనకు ఏమీ అక్కరలేదు.

నేను మీ హృదయంలో అంతర్యామిగా ఉన్నాను అని పరమాత్మ గీతలో చెప్పాడు. కానీ మనం ఆయనకోసం హృదయంలో వెతకటంలేదు, పుస్తకాలలో వెదుకుచున్నాము. అంటే ఈ మానవజాతి అంతా వస్తువు ఎక్కడ లేదో అక్కడ వెదుకుతోంది. అలా వస్తువు లేనిచోట ఎన్నివేల జన్మలు వెదికినా వస్తువు మీకు దొరకదు. వస్తువు ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడ వెదికితే ఈనాటికి కాకపోయినా ముందునాటికి అయినా అది మీకు దొరుకుతుంది. పరమాత్మకోసం ప్రతీవాడు వేదాలలో, ఉపనిషత్‌లలో వెదకటం ప్రారంభించాడు. భగవంతుడి కోసం ఇలా శాస్త్రాలలో వెదుకుచున్న మానవాళిని అక్కడనుండి మళ్ళించి హృదయంవైపుకు తిప్పినవాడు రమణభగవాన్ ఒక్కడు మాత్రమే. ప్రపంచంలో ఏ వస్తువులోను సుఖంలేదు, శాంతిలేదు. ఉన్నదంతా నీ హృదయంలోనే ఉంది, బయట ఏమీ లేదు. నీ సంతోషం ఒక తలంపు, దుఃఖం ఒక తలంపు, శరీరానికి సంబంధించిన మరణం ఒక తలంపు, పుట్టుక ఒక తలంపు, అన్నీ తలంపులే. ఆల్ థాట్స్ ఆర్ సారోఫుల్. నీకు తలంపు వస్తోంది అంటే నీ స్వరూపం నుండి నువ్వు దూరమైపోతున్నావు.

నేను ఎవడను అంటే మీరు ఎవరి అబ్బాయి? మీ కులం ఏమిటి? మీ మతం





ఈ దేహాలు మారిపోయినా, లోకాలు మారిపోయినా, పరిస్థితులు మారిపోయినా మీ జీవుడు ఎక్కడ ఉన్నా మిమ్మల్ని వెంటాడి, వెంటాడి మీకు జ్ఞానం ప్రసాదించేవరకు మిమ్మల్ని విడిచిపెట్టడు, వాడు గురువు. గురువు అంటే నీకు కనబడే రూపంకాదు, గురువు అంటే నీకు కనబడే శరీరం కాదు. శరీరం ట్రూత్ కాదు. శరీరం వస్తుంది, ముసలిది అయిపోతుంది, దానికి రోగాలు వస్తాయి, అది చనిపోతుంది. ఆ చనిపోయేదా నీకు గురువు, ఆ చనిపోయేదా నిన్ను అనుగ్రహించేది. అందుచేత నువ్వు ఏమి చెయ్యాలి అంటే గురువుతోటి శరీరం ఉన్నా, శరీరం లేకపోయినా ఆయనతో మానసిక అనుబంధం విడిచిపెట్టవద్దు. గురువు మాటలు చెప్పనక్కరలేదు. ఆయన మౌనం కూడా ఉపదేశమే. ఇప్పుడు నేను మాట్లాడుతున్నాను. ఇంకో అయిదు నిమిషాల తరువాత ఆగిపోతుంది. మౌనం అలాకాదు, అది కంటిన్యూస్‌గా పనిచేస్తుంది. దానిని పట్టుకోవటానికి ఒకోసారి నువ్వు మిస్ అయిపోతూ ఉంటావు. భగవాన్ అనుగ్రహం అలా ప్రవహిస్తూ ఉంటుంది, ఆయన అనుగ్రహంలో నుండి మనం మిస్ అవ్వకూడదు. అజాగ్రత్త పనికిరాదు, అశ్రద్ధపనికిరాదు. మనం చాలా జాగ్రత్తగా ఉంటేనే, శ్రద్ధగా ఉంటేనే ఆ గ్రేస్‌ను పట్టుకోగలము. గురువుమాట ఎక్కడనుండి వస్తుంది అంటే అది హృదయంలోనుండి వస్తుంది. గురువు మాటను అది మాట అనుకోవద్దు, అది దయ. గురువు మాట కూడా దయే అని ఎవడైతే అనుకొంటున్నాడో వాడు అదృష్టవంతుడు. లోపల ఉన్న సత్యం అది మాటలకు అందదు. మాటకు అందని దానిని మీకు మాటలలో గురువు చెపుతున్నాడు. ఎవరో కొంతమంది పుణ్యబలం ఉన్నవారికే అది అందుతుంది. పుణ్యమైన పనులు మీరు ఎంతోకొంత ముగింపు లేకుండా చేస్తూ ఉండండి. ముగింపు లేకుండా సత్కర్మ చేయటం వలన మీ మనస్సు పవిత్రం అవుతుంది. అందుచేత ఈ ఆధ్యాత్మిక జీవితంలో సత్కర్మ కూడా ఒక భాగం.

హృదయంలో ఉన్న సత్యం నీ మాటలకు అందదు, నీ మనస్సుకు అందదు. వేదంలో ఏమని చెప్పారు అంటే సత్యాన్ని తెలుసుకోవటానికి మాటలు పరుగెత్తాయి, మనస్సు పరుగెట్టింది. తెలుసుకోవటానికి చాలా దూరం వెళ్ళాయి. అది అందటం లేదు అని వెనక్కి తిరిగివచ్చేసాయి. ఎప్పుడైతే మాట అణిగిందో, ఎప్పుడైతే మనస్సు అణిగిందో, ఎప్పుడైతే దేహగతమైననేను పూర్తిగా శేషం లేకుండా అణిగిపోయిందో అప్పుడు నీకు లోపలఉన్న సత్యం నేనుగా నీకు వ్యక్తమవుతుంది. అది దేహానికి పరిమితం కాదు, మనస్సుకు పరిమితం కాదు, దేశకాలాలకు పరిమితంకాదు, అది యూనివర్సల్.

ఆచార్యులవారు ఏమన్నారు అంటే మీరు భగవద్గీత చదువుతున్నారు అనుకోండి అందులో కొన్ని విషయాలు మీ బుద్ధికి అందుతూ ఉంటాయి, మీ బుద్ధికి అందని విషయాలు

దేశంలో ఉన్నారు, ఏ ప్రాంతంలో ఉన్నారు అనేది ముఖ్యం కాదు. సత్యానికి దూరంలేదు, కాలం లేదు. ఇవి అన్నీ కూడా మనస్సు యొక్క కల్పితం. ఇక్కడ ముఖ్యమైన పాయింట్ ఏమిటి అంటే రాముడు, కృష్ణుడు వంటి అవతారపురుషులతోగాని, రమణుడుతోగాని, మహర్షులతోగాని, మహాత్ములతోగాని మానసికఅనుబంధం ముఖ్యం. మీరు భగవాన్‌ను మీ చుట్టం అనుకోండి. మీ చుట్టం అనుకొంటే ఆయన ఎప్పుడైనా జ్ఞాపకంవస్తూ ఉంటాడు. ఆయన మీకు బిగ్గెస్టు రెలిటివ్ అనుకోండి. ఏదోరకంగా మీ తిప్పలు మీరు పడి ఆయనతో మానసికఅనుబంధం పెట్టుకోండి. మీ శరీరాలు హైదరాబాద్‌లో ఉన్నా, ఎక్కడ ఉన్నా ఫరవా లేదు, ఆయనతో మానసికఅనుబంధం కలిగి ఉండండి. ఇంజనుతో పెట్టెకు కనెక్షన్ ఉన్నప్పుడు ఇంజను ఏవిధంగా అయితే ఆ పెట్టెలను లాక్కొనిపోతుందో అలాగే మీకు భగవాన్‌తో మానసికఅనుబంధం ఉన్నప్పుడు చేయవలసింది అంతా ఆయనే చేసేస్తాడు. అంతా అటువైపు నుండే రావాలి. మనం చేసే సాధన ఎంత? జపధ్యానములు ఎంత? మన మనస్సు రాగద్వేషములతో కుళ్ళిపోయి ఉంటే అది ఏమి సాధన చేస్తుంది? అసలు వచ్చేదంతా ఆయన గ్రేస్‌లోనుండి రావాలి. అందుచేత ఆయనతో మానసికఅనుబంధం పెట్టుకోమంటున్నారు.

గురువుయొక్క భౌతికరూపం ప్రధానంకాదు. రమణమహర్షిగారి శరీరం ఉన్నప్పుడు మనం లేము అనే భావన మీకు అక్కరలేదు. ఆయనకు కేన్సర్ వచ్చిందికదా! మీ శరీరం ఇంక ఎంతోకాలం నిలబడదు. మీరు వెళ్ళిపోతున్నారు, మేము ఉండిపోతున్నాము ఇంక మమ్మల్ని ఎవరు చూస్తారు అని భగవాన్‌ను అడిగితే ఇప్పుడు శరీరం ఉంది. శరీరం ఉన్నప్పుడు కూడా అది మిమ్మల్ని అనుగ్రహించటం లేదు. ఈ జడవస్తువా మిమ్మల్ని అనుగ్రహించేది. మిమ్మల్ని అనుగ్రహించేది ఈ శరీరం కాదు, ఏదైతే మిమ్మల్ని అనుగ్రహిస్తోందో దానికి చావులేదు. అదే సత్‌పదార్థం. అందుచేత మిమ్మల్ని అనుగ్రహించేదేమీ చనిపోవటం లేదు. రమణమహర్షిదేహం ఉన్నప్పటికంటే ఆయన దేహం విడిచిపెట్టిన తరువాతే భగవాన్ ఫోల్డ్‌లోకి ఎక్కువమంది వచ్చారు. దేహానికి ఆయనకు ఏమీ సంబంధం లేదు అని ఇప్పుడు మీకు తెలుస్తోంది కదా! మనకు దేహబుద్ధి ఉంది కాబట్టి ఆయనను కూడా దేహమాత్రుడిగా చూస్తాము. గురువు భౌతికరూపం ముఖ్యంకాదు, ఆయన భౌతికకాయం పోయిన తరువాత కూడా సంపర్కం నిలుస్తుంది. గురువుయొక్క శరీరం పడిపోయినతరువాత కూడా ఆ అనుబంధం మిమ్మల్ని వెంటాడుతూ ఉంటుంది. అది స్కిన్ డీప్‌లవ్ కాదు. అది జన్మాంతర అనుబంధం. మీ శరీరం పోయినతరువాత మీ ప్రారబ్ధ కర్మనుబట్టి మీరు ఏ శరీరం తీసుకున్నా, మీరు ఏ లోకానికి వెళ్ళినా మీరు ఎక్కడ ఉన్నారో గురువు చూసుకుంటూ ఉంటాడు. జనన మరణ చక్రంలోనుండి మీరు బయటకు వచ్చేవరకు, పునర్జన్మలేని స్థితిని మీరు పొందేవరకు





ఏమిటి? అది కాదు. హు యామ్ ఐ అంటే అక్కడ హూ ఈజ్ దిస్ ఐ అని. నేను, నేను అని చెప్పే ఈనేను ఎవడు అని. సత్యం ఒక్కటిగానే ఉంటుంది. ఉన్నది ఒక్కటే. ఈ బాడీ బౌండ్ ఐ కేవలం నీ కల్పితం. గాఢనిద్రలో వీడు ఎక్కడికి పోయాడు. చనిపోయిన తరువాత ఎక్కడికి వెళతాము అని చాలామంది అడుగుతూ ఉంటారు. ఇలా అడిగే మీరు గాఢనిద్రలో ఎక్కడికి పోతున్నారు. ఈ దేహమే సత్యం, ఈ దేహమే సర్వస్వం అని మీరు అనుకొంటున్నారు. ఈ దేహం మరణిస్తుంది కాని మరణంలేని సద్వస్తువు ఒకటి మన హృదయంలో ఉంది. రమణభగవాన్ మరణానుభవం ద్వారా మరణంలేని సద్వస్తువును పొంది అమృతస్వరూపుడు అయ్యాడు. కొన్ని క్షణాలలో హి బికేమ్ ఎ సెయింట్. ఏ వస్తువును తెలుసుకోవటానికి మానవజాతి అంతా సైన్స్ ద్వారా, టెక్నాలజీద్వారా, సాధనల ద్వారా ప్రయత్నం చేస్తోందో ఆ వస్తువు దగ్గరకు ఈయన వెళ్ళటంకాదు, ఆ వస్తువే వచ్చి ఈయనను వరించి, ఈయనలోని దేహబుద్ధిని నశింపచేసి ఆత్మబుద్ధిని ప్రసాదించి, అమృతానుభవాన్ని ప్రసాదించింది. అసలు బ్రహ్మపదార్థం గురించి తెలియకుండా, దాని గురించి శ్రవణం చేయకుండా ఆ వస్తువును పొందినవాడు స్పిరిట్యువల్ హిస్టరీలో రమణుడు మాత్రమే.

ఆయన టీచింగ్ మాట అటుంచండి. ఆయన మీ వంక ఒకసారి అలా చూస్తే చాలు. మనం ఆయన వంక చూడటంకాదు, ఆయన మన వంక చూడాలి. రామాయణంలో వాల్మీకి ఏమని చెప్పాడు అంటే మీరు రాముడిని చూడటంకాదు, రాముడిచేత మీరు చూడబడాలి. టీచర్స్ చాలామంది ఉండవచ్చు, గురువులు అందరు అనుగ్రహించలేరు. భగవాన్ అనుగ్రహస్వరూపుడు. ఒక్కసారి మీరు రమణానుగ్రహంలో పడితే అందులోనుండి బయటకు పోదాము అని మీరు ప్రయత్నం చేసినా పులి నోటిలోపడ్డ మాంసపుముక్క ఏవిధంగా అయితే బయటకు రాదో అలాగే రమణానుగ్రహంలో నుండి మీరు బయటకు రాలేరు. శాంతి స్వరూపం, ఆనంద స్వరూపం మీకు అనుభవైకవేద్యం అయ్యేవరకు ఈ జన్మలోనేకాదు, రాబోయే జన్మలలో కూడా ఆ పరమస్థితి పొందేవరకూ మిమ్మల్ని వెంటాడతాడు. ఎలా వెంటాడుతాడు అంటే వేటగాడు జంతువును ఎలా వెంటాడతాడో అలాగ మీరు ఏ జన్మలో ఉన్నా కూడా మిమ్మల్ని వెంటాడి ఆయన స్వరూపం మీకు ఇచ్చే వరకు ఆయన మిమ్మల్ని విడిచిపెట్టడు, అది రమణానుగ్రహం.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, జిన్నూరు - 30-12-2013)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈరోజున రమణాశ్రమం మణిగారు, వారి ధర్మపత్ని ఇక్కడకు రావటం జరిగింది.

ఇంగ్లీషు తారీఖుల ప్రకారం ఈ రోజు భగవాన్ పుట్టినరోజు. వైటిపీపుల్ కొంతమంది ఈరోజునే రమణజయంతి జరుపుకొంటారు. మనం నక్షత్రం ప్రకారం చేయటం జరిగిపోయింది. కాని తత్వం చెప్పాలంటే బర్త్‌డే లేనివాడికి మనం బర్త్‌డే చేస్తున్నాము. 1912వ సంవత్సరంలో భగవాన్ విరూపాక్షగుహలో ఉండగా కొంతమంది భక్తులు వచ్చి మీ బర్త్‌డే చేసుకొంటాము అన్నారు. “బర్త్‌డే అంటే అది సంతోషించేరోజు కాదు. కనీసం ఆ రోజున అయినా ఈ శరీరం ఎందుకు వచ్చింది అని విచారణ చేసుకోవాలి కాని స్వీట్లు తిని, పాయసం తాగి ఇది సంతోషించే రోజు కాదు” అని చెప్పారు. అయితే భక్తులు ఏమన్నారు అంటే తీరా మేము స్వీట్లు అవీ చేసుకొని వచ్చాము మీరు అలా కూర్చోండి, మేము తెచ్చుకున్నవి మేమే తినేసి వెళ్ళిపోతాము అన్నారు, సరే కానివ్వండి అన్నారు భగవాన్. ఆ రకంగా 1912లో భగవాన్ విరూపాక్ష గుహలో ఉండగా రమణ బర్త్‌డే చేయటం ప్రారంభమైంది. ఆయనకు బర్త్‌డే లేదు, డెత్‌డే లేదు.

ఉన్నదేదో ఉంది, లేనిదేదో లేదు. ఆ ఉన్నదాని గురించి శ్రవణ, మననాలకే ఆయన ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. భగవాన్‌ను బ్రాహ్మణస్వామి అని పిలిచేవారు. గణపతిశాస్త్రిగారు దైవప్రేరణ వలన భగవాన్ సమక్షంలోనికి వచ్చి ఆయనకు రమణమహర్షి అని పేరుపెట్టి భక్తులుకాని వారందరూ ఆయనను రమణమహర్షి అని పిలుస్తారు, రమణభక్తులు మటుకు ఆయనను భగవాన్ అని పిలుచుకోండి అని శాస్త్రిగారు ఆదేశించారు. సరే మీరు ఎలా పిలిచినా సద్వస్తువు ఒక్కటే. నేను అరుణాచలం వచ్చి కొత్తగా పొందింది అంటూ ఏమీ లేదు. నేను పొందవలసినది ఏదో మధురైలోనే పొందాను అని భగవాన్ చెప్పారు. మధురైలోని శివుడు సుందరేశ్వరుడు. ఆయన 64 లీలలు చూపించాడు, అక్కడ అందరూ మధురమీనాక్షి, మధురమీనాక్షి అంటారు కాని సుందరేశ్వరుడి పేరు ఎవరూ తలపెట్టరు. కాని లీలలు అన్నీ సుందరేశ్వరుడు చేసాడు. అలాగే రామకృష్ణమఠ్‌లో కూడా శారదామాతకు ఉన్నపేరు, గౌరవం రామకృష్ణుడికి లేదు, వివేకానందకు లేదు. అది వారి దేహప్రారబ్దం అవ్వవచ్చు, మనం ఏమి చెప్పలేము. గౌరవం కూడా అది మనం కోరితే రాదు, ఆ దేహప్రారబ్దాన్నిబట్టి వస్తుంది. మధురైలో మీనాక్షి గుడికి దక్షిణసింహద్వారం దగ్గర రమణ మందిరం ఉంది. అక్కడే రమణస్వామి మరణానుభవం పొందారు. ఆయన జీవితంలో అది చాలాముఖ్యమైన సంఘటన. ఆయన ఉపనిషత్‌లుగాని, భగవద్గీతగాని స్పిరిట్యువల్ లిటరేచర్ ఏమీ చదవలేదు. బ్రహ్మపదార్థం అనిర్వచనీయం. దాని గురించి ఆయన శ్రవణం చేయలేదు, మననం చేయలేదు. ఆ వస్తువే వచ్చి ఆయనను వరించింది.

ఐయామ్ దట్ ఐయామ్. ఉన్నాను ఆ ఉన్నదేదో నేనై ఉన్నాను. దిస్ ఈజ్ ది కరెక్ట్ డెఫినిషన్ ఆఫ్ గాడ్. ఉన్నదేదో ఉంది, అది ఎవరో కాదు, అది నేనై ఉన్నాను. నేను ఎవడను





ఎస్కేప్ అయినా శరీరం మరణించాక మనలను పాడులోకాలకు ట్రాన్స్‌ఫర్ చేసి అక్కడ పనిష్మెంట్ ఇస్తారు, అంటే ఇతరలోకాలలో అయినా మనం ఆ పనిష్మెంట్ ఫేస్ చెయ్యాలి. ఆ పనిష్మెంట్ కూడా ఆయన గ్రేస్. భగవంతుడు పనిష్మెంట్ ఎందుకు ఇస్తాడు అంటే ఆ పొరపాటును మరల రిపీట్ చెయ్యకుండా ఉండటానికే ఆయన శిక్ష వేస్తాడు. అది కూడా భగవంతుడు దయే. మహాత్ముల దగ్గరకు వెళ్ళి మేము ఈ పొరపాటు చేసాము అని చెపితే వాళ్ళు ఏమంటారు అంటే డోంట్ రిపీట్ యిట్ అంటారు, అంతవరకూ ఎక్స్‌క్యూజ్ చేస్తారు.

దేహం చనిపోయినప్పుడు నేను చనిపోతున్నాను అని మనం అనుకొంటాము ఎందుచేతనంటే మనకు దేహంతో తాదాత్మ్యం ఉంది. రమణమహర్షిగారి దేహం కూడా ఆయన 16వ సంవత్సరంలో చనిపోయింది. దేహం చనిపోయినప్పుడు నేను చనిపోవాలి కదా మరి చావులేకుండా ఉన్నాను ఏమిటి? ఈ దేహానికి నాకు సంబంధం కనబడటం లేదు ఏమిటి అనుకొన్నాడు. దేహము చనిపోయినా ఏ వస్తువుకైతే చావు లేదో ఆ వస్తువే తాను అయిపోయాడు. హి బికేమ్ ఇమ్మోర్టల్. దేహం చనిపోయినా చావులేకుండా ఒక వస్తువు నాలో కనిపిస్తోంది. దానికి, దేహానికి సబంధం లేదు. దేహం చనిపోయిన తరువాత కూడా నేను ఉంటాను అనే అనుభవం ఆయనకు కలిగింది. ఏ వస్తువుకైతే మరణం లేదో దానిని డైరెక్టుగా దర్శించాడు కాబట్టి ఆయనను ఋషి అన్నారు. అంటే ఉన్న వస్తువును ఉన్నట్లుగా దర్శించాడు కాబట్టి ఆయన ఋషి. శరీరం చనిపోయినప్పుడు మనకందరకు భయం కలుగుతుంది ఎందుచేతనంటే శరీరం చనిపోయిన తరువాత మనం ఉండము అనే భావన మనకు ఉంది. శరీరం చనిపోయినప్పుడు సఫరయ్యేది ఎవరు అంటే దేహగతమైన నేను, అదే ఏడుస్తుంది, దానినే జీవుడు అంటారు. ఆ జీవుడినే బ్రహ్మంలో కలిపేయమంటున్నారు. నేను ఎవడనులో అలా చెప్పారు. ఏకాత్మపంచకం దగ్గరకు వచ్చేటప్పటికి కలపటానికి, తీసేయటానికి వాడు ఉంటే కదా అన్నారు భగవాన్. జీవుడు లేడు, ఎవడూ లేడు పొమ్మన్నారు. అది ఫైనల్ వర్డ్. జీవుడు అంటూ ఉంటే కదా కలపటానికి, తీసేయటానికి, వాడు లేడు. జీవుడు ఉన్నట్లు మీకు కనిపిస్తున్నాడు అంతే. నిజంగా ఉంటే ఎక్కడికి పోతాడు. ఉన్నట్లు మీకు కనిపిస్తున్నాడు కాబట్టి విచారణ చేస్తే పోతాడు.

మాటకంటే మౌనం శక్తివంతమైనది. మహాత్ములతో సాంగత్యం మంచిది. వారు ఎక్కువగా మాట్లాడరు, వారు మౌనంగానే పనిచేస్తారు. తెలివైనవారు ఎక్కువగా మాట్లాడరు, ఎక్కువగా మాట్లాడేవారికి ఏమీ తెలియదు. మీరు పాలకొల్లులో ఉన్నా, అమెరికాలో ఉన్నా, మరి ఏ దేశంలో ఉన్నా మెంటల్ కాంటాక్టు విత్ భగవాన్ ఈజ్ ఎస్సెన్షియల్. మీరు ఏ

పెద్దది అయిపోదు, నీకు తెలియబడకపోవటం వలన అది చిన్నది అయిపోదు. అది ఎలా ఉండాలో అలాగే ఉంటుంది.

మహాత్ములతోటి, మహర్షులతోటి సహవాసం మంచిదే. వాళ్ళు నీకు డబ్బులు ఇచ్చి బట్టలు కొనుక్కోమనరు. వారే కొంటారు, వారే ఆది పుచ్చుకొని మిషను దగ్గరకు వెళ్ళి కుట్టించి తెచ్చి నీకు తొడుగుతారు. వారు మహాత్ములు. ఇప్పుడు మహాత్ములు అంటే అర్థమయ్యిందా? మీకు వడ్డించిన విస్తరిలా చేస్తారు. ఒకవేళ అవసరమైతే ముద్ద కలిపేసి కూడా నీ నోట్లో పెడతారు, ఇంక మింగటం అనే పని నువ్వు చెయ్యాలి. ఆ చిన్న పని అయినా నువ్వు చెయ్యి. అది ఒక్కటీ చేస్తే సరిపోతుంది. ఎంత దయో చూడండి. నీకు తెలిసినా, తెలియకపోయినా నీ లోపల ఒక నిజం ఉంది. దానిని రిలైజ్ చేయటమే నీ జీవిత గమ్యం. అది కాకుండా నువ్వు జీవితంలో ఏది సాధించినా అదంతా డ్రీమ్ స్టఫ్. ఒక్క సత్యం తప్పించి, బ్రహ్మం తప్పించి ప్రతీదీ నీ మనోకల్పితం. నీ హృదయంలో సద్వస్తువు ఉంది. దానితో నువ్వు కలిసిఉండలేకపోతున్నావు. దానికి దేహబుద్ధి అడ్డు వస్తోంది. అందుచేత బయట ఉన్న సత్పురుషులతోటి సహవాసం మంచిది. మీ కంటే ఎక్కువ చైతన్య స్థాయి ఉన్నవారితో సహవాసం చేయటం వలన కొంతవరకు మీకు సహాయసహకారములు అందుతాయి. సత్పురుషులు మౌనంగానే పని చేస్తారు, అది మీ కళ్ళకు కనబడదు. బొంగరం వేగంగా తిరిగేటప్పుడు అసలు తిరగటంలేదు అని మనకు అనిపిస్తుంది ఎందుచేతనంటే ఆ స్పీడును మన కళ్ళు పట్టుకోలేవు. బొంగరం తిరుగుతోంది కాని ఆ స్పీడును నీ కళ్ళు పట్టుకోలేక పోవటం వలన అది తిరగటం లేదు అనుకొంటున్నావు. జ్ఞాని చేసేపని అలాగే ఉంటుంది. అది నీ కళ్ళకు కనబడదు, నీ ఇంద్రియాలకు అందదు, నీ బుద్ధికి అందదు.

భగవంతుడు మనిషికి బుద్ధిని ఇచ్చాడు, జంతుజాలానికి బుద్ధి లేదు. అందుచేత జంతువులు పొరపాట్లు చేసినా భగవంతుడు వాటికి శిక్ష వేయడు. మనకు బుద్ధి ఇచ్చాడు కాబట్టి మనం ఏదైనా పొరపాటు చేస్తే ఈశ్వరుడు మనకు పనిష్మెంట్ ఇచ్చేస్తాడు. అందుచేత మనం జాగ్రత్తగా ఉండాలి. జంతువులకు బుద్ధిలేదు కాబట్టి అవి తప్పు చేసినా వాటికి పెద్ద పనిష్మెంట్ ఉండదు కాని మనం తప్పు చేస్తేమటుకు మనకు శిక్ష తప్పదు, చనిపోయిన తరువాత చెడ్డలోకాలకు పంపేస్తారు. ఏమండీ ఈ శరీరాన్ని ఇక్కడే స్మశానంలో కాల్చేస్తారు కదా మరి ఆ చెడ్డలోకంలో శరీరం లేకుండా పనిష్మెంట్ ఎలా ఇస్తారు అంటే అక్కడో శరీరం ఇచ్చి పట్టుకొని కొడతారు. మనలో పొరపాటు ఏమిటి అంటే మనం ఏ శరీరంలో ఉంటే అదే మనం అనుకుంటాము కదా! మనం పొరపాట్లు చేసి ఇక్కడ కోర్టులలో నుండి





అంటే నువ్వు నేను నేను అని చెపుతున్నావు కదా, ఆ నేను ఎవడు అంటున్నారు భగవాన్. అసలు ఈ ప్రశ్న ఎందుకు వచ్చింది అంటే నువ్వు ఏదిగా ఉన్నావో దానితో నీకు తాదాత్మ్యం లేదు. నువ్వు కాని దేహంతోటి, నువ్వుకాని మనస్సుతోటి నువ్వు తాదాత్మ్యం పొందుతున్నావు. ఇలా నువ్వు కానిదానితో నువ్వు తాదాత్మ్యం పొందుతున్నంతకాలం నువ్వు ఏదిగా ఉన్నావో అది నీకు తెలియబడదు. ఉన్నది ఉన్నట్లుగా నీకు తెలిస్తే అప్పుడు లేనిది లేనట్లు తెలుస్తుంది. రమణస్వామికి మధురైలో ఆయన పినతండ్రిగారి ఇంటివద్ద మరణానుభవం కలిగింది. ఆయన మరణానుభవం ఎందుకు పొందారు అంటే అది దేవరహస్యం, అది మనకు తెలియదు. మరణానుభవం ద్వారా తానుకాని దేహంలోనుండి, తానుకాని మనస్సులో నుండి, తానుకాని ప్రపంచంలోనుండి ఇలా తానుకాని దాంట్లోంచి విడిపోవటం జరిగింది. శరీరం చనిపోయింది, మనస్సు యొక్క చలనం ఆగిపోయింది, శ్వాస ఆగిపోయింది. ఈ దేహానికి, మనస్సుకు, ఇంటలెక్ట్‌కు అతీతంగా ఎక్కడో అంతరాంతరాళాలలో నేను ఉన్నాను, ఆ ఉన్న దానికి దేహంతోటి, మనస్సుతోటి, ఈ చావుపుట్టుకతోటి, లోకంతోటి ఏమి సంబంధం లేదు అనే అనుభవం ఆయనకు కలిగింది. నా దేహం మరణించింది, దేహం మరణించినా నేను ఉన్నాను అంటే మరణానుభవం ద్వారా తాను దేహమాత్రుడను కాదు అనే అనుభవం ఆయనకు కలిగింది. ఆయన చెప్పింది మనకు అర్థం కాకపోవచ్చు కాని అది అనుభవైకవేద్యం. మరణానుభవం ద్వారా మరణాన్ని అతిక్రమించి ఆయన అమృతత్వాన్ని పొందారు. ఏ వస్తువును తెలుసుకోవటానికి మానవజాతి అంతా ప్రయత్నం చేస్తోందో దైవానుగ్రహంవలన, అరుణాచలేశ్వరుని అనుగ్రహం వలన కొన్ని క్షణాలలో ఆ వస్తువును పొంది ఆయన సుఖి అయిపోయారు. మరణంలేని సత్యవస్తువు ఒకటి మన హృదయంలో ఉంది అని తెలియకుండా, దాని గురించి శ్రవణం చేయకుండా, ఏమి చేయకుండానే అరుణాచలేశ్వరుని అనుగ్రహం వలన చావులేని సద్వస్తువు ఆయనకు అనుభవైకవేద్యం అయ్యింది. చావులేని సద్వస్తువుకు, చనిపోయే ఈ దేహానికి ఇసుమంతయు సంబంధం లేదు అనే విషయం అనుభవపూర్వకంగా ఆయనకు తెలిసింది. ఆయన 16వ సంవత్సరంలో మధురైలో ఏదైతే అనుభవాన్ని పొందాడో జీవితం పొడుగునా ఆయన పొందిన అనుభవాన్ని చిన్న చిన్న మాటలతో మన బ్రెయిన్‌కు అందేలా స్వీట్‌గా చెప్పారు. ఇంటర్వ్యూ లేదు, 24 గంటలు భక్తులకు దర్శనమే. ఇలా భక్తులకు అందుబాటులో ఉన్న ఋషి మనకు కనబడడు. ఇలా తాను పొందిన అనుభవాన్ని అరుణాచలంలో 54 సంవత్సరాలు టీచ్ చేసారు, వాడు భగవాన్ శ్రీరమణమహర్షి.

నేను పండితుడిని కాదు, కొన్ని ఉపనిషత్‌లు అక్కడక్కడ చూసాను. నేను చెప్పేది

పండితులు ఒప్పుకోరు. కాని ఆత్మతత్వం గురించి చెప్పటంలో ఉపనిషత్ ఋషులకంటే రమణభగవాన్ చాలా బాగా చెప్పారు. మనకు అర్థమయ్యేలాగ, సూటిగా, ఎక్కువ స్పష్టతతో చెప్పారు. మనకు ఏది అవసరమో, ఎంతవరకు అవసరమో అంతవరకు చెప్పారు, ఉపనిషత్ ఋషులు అయితే ఒక మంచి పాయింట్ చెప్పటానికి ముందు చాలా మాటలు చెప్పి చివరలో ఆ పాయింట్ దగ్గరకు వస్తారు. భగవాన్ అలాకాదు ఆయన చెప్పదలచుకున్నది మనలను చిరాకుపెట్టకుండా సూటిగా చెపుతారు. గమ్యం గురించి డైరెక్టుగా చెపుతూ దానిని మన అరచేతిలో పెడతారు. అరచేతిలో ఉన్న వస్తువును చూడటం ఎంత తేలికో అంత తేలికగా సబ్జక్టు అర్థమయ్యేలాగ చిన్న చిన్న మాటలతో తన అనుభవాన్ని జీవితం పొడుగునా మనకు వివరించారు. ఆయనకు అనుభవం ఉంది, ఎదుటివారికి అర్థమయ్యేలాగ చెప్పగల శక్తి ఉంది. ఆయన చెప్పేది నీకు అర్థం కాకపోతే నీకు అర్థమయ్యేలాగ నిన్ను అనుగ్రహించగలరు, ఆయన అనుగ్రహస్వరూపుడు.

మీరు చెప్పేది మాకు తెలియటంలేదు స్వామీ అంటే అలవాట్లు అంత వేగముగా ఉన్నవి, వాసనలు అంత వేగముగా ఉన్నవి, వాటి వేగం ఎక్కువగా ఉన్నమూలంగా నేను చెప్పిన మాటలు మీకు పట్టటం లేదు. వాటిని జయించటం కష్టం. అలాగని మిమ్మల్ని గాలికి విడిచిపెట్టేయరు. ఆయన ఏ స్థితిలో ఉన్నారో ఆ స్థితిని మనచేత పొందింపచేయటానికి జీవితం పొడుగునా కృషిచేసిన మహర్షి ఆయన. ఏ వాసనల వలన, ఏ అలవాట్ల వలన ఆయన చెప్పేది మనకు అర్థమవ్వటం లేదో టైము చూసుకుని వాటిని బయటకులాగి కాల్చి బూడిద చేసేవరకు మిమ్మల్ని విడిచిపెట్టరు. వాడు రమణభగవాన్. ఒకసారి మాటల సందర్భంలో భగవాన్ ఏమన్నారు అంటే మీ తోటి నాకు పనిలేదు అన్నారు. మరి మాతోటి పని లేనప్పుడు ఇంక టీచింగ్ దేనికి అని అడిగారు. అవుటాఫ్ లవ్, అవుటాఫ్ కంపేషన్, అవుటాఫ్ గ్రేస్. మీకు టీచింగ్ చేయటానికి ఒక్క కంపేషన్ తప్పించి ఇంకో కారణం ఏమీలేదు, దీనికి భౌతికమైన ప్రయోజనాలు ఏమీలేవు. ఒక ప్రధానమంత్రి పదవి చేయటం కంటే, వేలాది కోట్లు డబ్బు సంపాదించటంకంటే, మీరు శాస్త్రపండితులు అవ్వటం కంటే మీరు సత్యాన్ని రీలైజ్ చేయగలిగితే మీ ద్వారా ప్రపంచానికి జరిగే సహాయసహకారములు మరి ఎవ్వరివల్లా జరుగవు. అసలు ఆ ట్రూత్‌ను రీలైజ్ చేయాలి. యు మస్ట్ నో ద ట్రూత్ అండ్ ద ట్రూత్ ఓన్లీ షల్ మేక్ యు ఫ్రీ. మీరు సత్యాన్ని రీలైజ్ చేస్తే మీ ద్వారా మానవజాతికి ఎంతో సహాయసహకారములు అందుతాయి. బయట ప్రక్రియలవలన ఏమీకాదు. మీకు ధనం ఉండవచ్చు, పాండిత్యం ఉండవచ్చు, పవర్ ఉండవచ్చు. ఇవన్నీ ప్లెజర్స్. ఇవి కాదు. అసలు పొందవలసింది ఏదో అది మీరు పొందితే మీ ద్వారా లోకానికి ఎంతోమేలు జరుగుతుంది.





మీరు ఎప్పుడైనా రమణాశ్రమానికి వెళితే బి యాజ్ యు ఆర్ అనే ఇంగ్లీషు పుస్తకం కొని చదవండి. అందులో రమణ టీచింగ్ అంతా క్రోఢీకరింపబడి ఉంది. దానికి పింగళి సూర్యసుందరంగారు తెలుగు అనువాదం కూడా చేసారు.

జ్ఞానియొక్క ప్రభావం భక్తుని హృదయంలోనికి మౌనంగా ప్రవేశిస్తుంది. వాళ్ళ వైబ్రేషన్స్ సైలెంట్‌గా పనిచేస్తాయి. మహాత్ములు స్లోగా, స్టడీగా, సైలెంట్‌గా పనిచేస్తారు. మీకు మెచ్యూరిటీ ఎంతవరకు ఉందో చూస్తారు. అనుగ్రహం పంపితే మీ బ్రెయిన్ ఎంతవరకు రిసీవ్ చేసుకుంటుందో చూసుకొంటూ ఉంటారు. ఎప్పుడు అనుగ్రహిస్తారో చెప్పలేము కాని అనుగ్రహించటం మటుకు ఖాయం. అందుచేత సజ్జనసాంగత్యం ముఖ్యం. సజ్జన సాంగత్యం కోసం అవసరమైతే భూమి యొక్క అంచులదాకా ప్రయాణం చెయ్యి అని ఐన్‌స్టీన్ చెప్పాడు. వారి వైబ్రేషన్స్ నీ మీద పనిచేస్తాయి. సత్యాన్ని రీలైజ్ చేయడానికి హోలీ కంపెనీ నీకు సహకరిస్తుంది. మీరు ఎరుగున్న వెంకట్రామన్ ఇక్కడలేడు, వాడు ఎప్పుడో పోయాడు, ఇక్కడ ఉన్నవాడు ఎవడో మీకు తెలియదు అంటే ఒక జ్ఞానిని అర్థం చేసుకోవటం అజ్ఞానికి సాధ్యం కాదు. గణపతిశాస్త్రిగారు వచ్చేవరకు అసలు భగవాన్ యొక్క అంతస్థు తెలిసినవాడు తిరువణ్ణామలైలో కనబడలేదు. ఎందుచేతనంటే ఎదుటివాడియొక్క అంతస్థు నీకు తెలియటానికి, ఎంతోకొంత నీకు కూడా అంతస్థు ఉండాలి, ఆయనను అర్థం చేసుకోవాలి అంటే నీకు ఎంతోకొంత వివేకం అవసరం.

అందరి హృదయాలలో అంతర్యామిగా ఉన్నాను అని పరమాత్మ గీతలో చెప్పాడు. ఇది నూటికినూరుపాళ్ళు సత్యం. యోగిరామయ్యగారితో గాంధీగారు ఏమన్నారు అంటే మీరు రమణాశ్రమం ఎక్కువగా వెళతారుకదా అందరి హృదయాలలో ఏదైతే ఉందో భగవాన్ హృదయంలోను అదే ఉంది. భగవాన్ హృదయంలో ఏదైతే ఉందో అందరి హృదయాలలోను అదే ఉంది. ఇంక ఆయనలో ఉన్న ప్రత్యేకత ఏమిటి అని ప్రశ్న. యు ఆర్ కరెక్ట్. అందరి హృదయాలలో ఏది ఉందో భగవాన్ హృదయంలోను అదే ఉంది. అది ఒకరిలో ఎక్కువలేదు, ఇంకొకరిలో తక్కువ లేదు. అయితే ఆయనకు మనకు తేడా ఏమిటో చెప్పమంటారా? ఆయనకు మనకు ఒక్కటే తేడా ఉంది. భగవాన్ హృదయంలో ఏముందో ఆయనకు తెలుస్తోంది. అది మన హృదయంలో కూడా ఉన్నమాట నిజమే కాని మన హృదయంలో ఉన్నది మనకు తెలియటం లేదు. ఆయన హృదయంలో ఉన్నది ఆయనకు తెలుస్తోంది, అదే ఆయనలో ఉన్న ప్రత్యేకత. అసలు తెలుసుకోవలసింది అదే కదా. అది నీకు తెలిసినా, తెలియకపోయినా అది ఎలా ఉండాలో అలాగే ఉంది. నీకు తెలియబడటం వలన అది

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| ఫిబ్రవరి | 27 | జిన్నూరు శ్రీ రమణ క్షేత్రం (శివరాత్రి) |
| మార్చి | 16 | చించినాడ - గీతా మందిరం |

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**

## ఆత్మ నీరాజనం

సమత, మమతలతో సాగె కుదవ వంశాన
శ్రీ సత్యనారాయణ మాష్టారుగారి జీవితము
అధ్యాపక ప్రవృత్తిని అంకితభావంతో వన్నెతెచ్చి
తన శిష్యులను ప్రతిఫలాపేక్షలేక “ప్రేమ ప్రేమకోసమే” అనే స్ఫూర్తిని
వారి నరనరాన నింపి, సమాజానికి అంకితం చేసిన ధన్య జీవి
కర్మయోగిగా గణితికెక్కి సేవ - ప్రేమలను
ఆలంబనముగా చేసుకొని వృద్ధ జనాశ్రమమును
సమాజ సహకారంతో సమోన్నతముగా తీర్చిదిద్ది
దీనజన మందారంగా ‘అతిథి దేవోభవా’ అంటూ దీనుకుకల్పతరువుగా
ఆశ్రమాన్ని సుందర, సుమధుర, నందనవనంగా, ఆధ్యాత్మిక వాతావరణాన్నికల్పించి
ఇంద్రియాల సహకారం, ‘ససేమిరా’ అని సహకరించకపోయినా మొక్కవోని ధైర్యంతో
స్థితప్రజ్ఞుడిగా కొనఊపిరి ఉన్నంతకాలం శ్రీరామచరణాల స్మరణతో
ప్రశాంతంగా తనువుచాలించిన ఆ ప్రేమమూర్తికి ఇదియే
మా హార్ధిక పూజాసుమమాల తండ్రి - తండ్రి - తండ్రి
మీ ఆత్మకు ఇదియే - మా నీరాజనములు.

ఉండ్రాజవరం　　　　　　　　　　ఇట్లు

దిll 18-12-2013　　　　**శ్రీమతి బేతిన సుబ్బమ్మ శ్రీ నందిగం అప్పారావు వృద్ధ జనాశ్రం**



## మహాశివరాత్రి

దిll 27-02-2014న జరుపుకోబోయే మహాశివరాత్రి పర్వదినం జీవుడికి, శివుడికి గల అభేదత్వాన్ని గుర్తుచేసే రోజు. శుద్ధ చైతన్యము అవ్యక్తము. ఆది మధ్యాంతరహితము అయిన పరమాత్మ లింగరూపం ధరించిన రోజే శివరాత్రి. పరమాత్మ యొక్క ఉనికికి చిహ్నంగానే లింగరూపాన్ని ఆరాధిస్తాం. శివ అంటే శుభము, శివుడంటే మంగళప్రదమైన ఆత్మ, లింగం అంటే గుర్తు. సర్వస్వతంత్రుడు, సృష్టిస్థితిలయములకు అతీతుడైన పరమాత్మ, మన అంతర్యామిగా ఉన్నాడు. లోదృష్టిలేని కారణంగా ఆయన మనకు తెలియబడుటలేదు. సద్గురు కృప, సద్గురుబోధ లోదృష్టిని కలిగించి, స్వరూప సచ్చిదానంద స్థితిలోకి మనను మేల్కొలుపుతుంది. స్వరూపంగా బ్రహ్మమైయుండి, మనకన్న వేరుగా బాహ్యంలో, బ్రహ్మముకోసం వెదుకుతున్నాం. కేవలం గురువు అనుగ్రహం వల్లమాత్రమే, ఈ వేరుబుద్ధినుండి విడుదలపొందగలము. భగవాన్ శ్రీరమణమహర్షి మాటల్లో “ప్రతివ్యక్తి చైతన్యస్వరూపుడే! అంటే శివుడే! జగత్తులోని అన్ని నామరూపాలకు మూలము శివుడే! శివుడు, శక్తి, ఈశ్వరుడు ఇలా పేరు ఏదైనా ఒకే అద్వయ చైతన్యము. శివుడు లేక ఇతరము ఏమీ ఉండజాలదు. సర్వము శివునిలోనే, శివునివల్లనే! శివుడు అందరిలో ఉండే నిరాకార ఆత్మ”. అంతర్యామిగా ఉన్న పరమాత్మను నిరంతరం స్మరించడం వల్ల మనకు పవిత్రత, ఏకాగ్రత, లోచూపు కలుగుతుంది. మనకు దేహం ‘నేను’గా అనుభవంలో ఉంది అదే అవిద్య లేదా చీకటి. బ్రహ్మాత్మ బుద్ధి కలిగితే అదే వెలుతురు. అవిద్యా నిద్రనుండి మేలుకొలుపే జాగరణ. శివరాత్రి రోజున శివుడికి దగ్గరగా ఉండడమే ఉపవాసం. శివుడు జ్ఞానప్రదాత, శాంతిప్రదాత ఆయన మననుండి ఏమీ ఆశించడు, మన అహంకారాన్ని తప్ప! కాని మనందరికి అన్నీ ఇస్తాడు.

**శాంతం శివ మద్వైతం॥**

**- చావలి సూర్యనారాయణమూర్తి, అమలాపురం**

**Vol : 19 Issue : 06**
**05-02-2014**